రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ఉచిత భూన్యాయ శిబిరాలు అభినందనీయం

**యాచారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు అందించేందుకు శనివారం మండల కేంద్రంలో భూ న్యాయ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులను ప్రభుత్వం ముప్పుతిప్పలు పెడుతుందన్నారు. భూమి ఉన్నా పట్టా కాకనో, ధరణికి ఎక్కకనో, నిషేధిత జాబి తా వలలో చిక్కుకుని ప్రతి గ్రామంలో వందలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారన్నారు. భూమిని నమ్ముకుని బతికే రైతులను ధరణి పోర్టల్ తెచ్చి చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. వీటన్నింటిని ఎదుర్కో వడానికి రైతులకు, భూ భాదితులకు ఉచిత న్యాయ సలహాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన ఈ భూ న్యాయశిబిరాలు అభినందనీయమన్నారు. తాడిపత్రి సర్పంచ్ రమేష్, స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గుండ్ల వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ గుప్తా, మల్‌రెడ్డి, ఏర్పుల శేఖర్ యాదవ్, మధు, రాంబాబు, కంటేకర్ రాహుల్, శ్రీశైలం, బైకని శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## నేడు అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో ఆదివారం దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన జరుగనుంది. 1వ వార్డు పరిధిలో నూతనంగా శ్రీఎర్రపోచమ్మ, నల్లపోచమ్మ దేవాలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 5 నుంచి నిర్వహి స్తున్న అమ్మవార్ల కుంభ అభిషేక కార్యక్రమాలు తుదిదశకు చేరుకున్నాయి. మున్సిపల్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, చిల్కూరి హేమలత గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దల ఆధ్వ ర్యంలో విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని మామిడి, కొబ్బరి తోరణాలు, వివిధ రకాల పూలతో అలంకరించి విద్యుత్ దీపాలు వేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి విచ్చేస్తున్నారని నిర్వహకులు తెలిపారు. ఉదయం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఎర్రపోచమ్మ, నల్లపోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని అనంతరం బోనాలు ఊరేగించి నైవేద్యం సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి కోరారు.

# ఇంటింటా వేరు కుంపట్లు

### పార్టీలకు తప్పని ఇంటిపోరు

### అధికార విపక్షాల్లోనూ ఇదే తీరు!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,(యాచారం), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాజకీయ పార్టీలో వేరు కుంపట్లు ఇటీవల ఎక్కువయ్యాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఒకవైపు, మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, కొత్త కుర్మ శివకుమార్ వేర్వేరు వర్గాలుగా ఏర్పడి పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీలో సైతం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, క్యామ మల్లేష్‌లు నిత్యం ప్రజల్లో ఉంటూ చురుగ్గా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మొదటిసారి మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ వచ్చినా ఓడిపోవడం, రెండవసారి మహేశ్వరం ను ండి పోటీ చేసి ఓడిపోవడం, ఆయన సోదరుడు రాంరెడ్డి ఇక్కడ ఓడిపోవడం, మూడవసారి టిక్కెట్ రాకపోవడంతో బిఎస్పీ నుండి పోటీ చేసి ఓడిపోవడంతో ప్రజల్లో సానుభూతి ఉందని పలువురు భావిస్తున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత, కెసిఆర్ నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలు సంపన్నులకు సంక్షేమ పథకాలు అంటూ నిరుపేదలు ఆగ్రహంగా ఉన్నారు. ఇలా పలు అంశాలు కాంగ్రెస్ పార్టీకి కలిసి రానున్నాయి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో, కార్యకర్తల్లో ఉన్న ఆసక్తి నాయకత్వలోపం ఉందని భావిస్తున్నారు. మాజీ ప్రజాప్రతినిధుల్లో ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిధుల్లో గతంలో ఉన్నంత ఉత్సాహం నేడు లేదని భావిస్తున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై మక్కువ, అభిమానం ఉన్నా నాయకుల్లో అంతరించిపోయిందని పలువురు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం. సంకల్పబలం తక్కువగా ఉందని అంటున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయి నాయకత్వం వహించే క్యాడర్ తగ్గిందని పలువురు గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశావహులందరికీ సీనియర్లు, మాజీ ఎమ్మెల్యే వారందరికీ ప్రోత్సహిస్తున్నట్లు వారితోనే గ్రూప్ రాజకీయాలు పెరుగుతున్నాయని పలువురు కాంగ్రెస్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యేకు సమన్వయలోపం కారణంగానే గ్రూప్ రాజకీయాలకు దారి తీస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయం సాధించాలంటే పంతాలు విడిచి పెద్దమనుషులు కలిస్తే కాంగ్రెస్ పార్టీది విజయం తథ్యమని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలో ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సంకల్పంతో సమిష్టిగా సమన్వయంతో అందరినీ కలుపుకుపోతే గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. పార్టీలో నాయకులను కలుపుకుపోయే వ్యక్తులు కావాలి. గెలవాలంటే సహనం, ఓపిక, ప్రతి ఒక్కరికీ కలుపుకుపోయే తత్వం ఉంటుందంటున్నారు. చిన్నా, పెద్ద అందరి సలహాలు తీసుకుంటూ ముందుకు నడిస్తేనే లక్ష్యం చేరుకుని విజయం సాధిస్తారని వారి శ్రేయోభిలాషులు కోరుతున్నారని, ఆయన అలాగే నడుచుకుంటున్నారని పేర్కొంటున్నారు. అధికార పార్టీలో మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నాయకత్వాన్ని సీనియర్లు అయిష్టత చూపుతున్నా సమన్వయం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. క్యామ మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నుండి ఉన్నత పదవులు వదిలి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన తరువాత పదవులు లేక ఇంటిపట్టే ఉండి గత ఆరు నెలల నుండి అన్ని కార్యక్రామలకు హాజరవుతూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్ ఏదో ఒకటి ఆశిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు గుసగుసలాడుతున్నారు. ఎన్ని జరిగినా మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి మాత్రం ఆయన చేపట్టిన పాదయాత్రలో క్యామ మల్లేష్‌కు ప్రత్యేకత కల్పిస్తూ బ్యానర్లు, చిత్రపటాలకు ప్రత్యేక స్థానం కల్పించారు. శాసనసభ ఎన్నికలకు 10 నెలలు ఉండడం, అప్పుడే ఎన్నికల హడావిడి మొదలవడం చూస్తుంటే ఎవరి వ్యూహాలు వారికే ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్‌లో సమన్వయం కుదిరేనా, అధికార పార్టీలో క్యామ మల్లేష్‌కు ఏ పదవి దక్కనుందో భవిష్యత్ కాలం నిర్ణయించనుంది.




## డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళితసేన నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ పట్ల అల్వాల్‌కు చెందిన బిజెపి,ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘం నాయకుడు హమారా ప్రసాద్ అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎ బ్లాక్ అధ్యక్షులు పి.మహేశ్, జిల్లా దళితసేన సీనియర్ నాయకులు తుంకి మల్లేశ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం శామీర్‌పేట మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, దళితసేన నాయకులు పాలాభిషేకం చేసి శుద్ది చేశారు. ఆ తరువాత అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎ బ్లాక్ అధ్యక్షులు పి.మహేశ్, జిల్లా దళితసేన సీనియర్ నాయకులు తుంకి మల్లేశ్‌లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల హమారా ప్రసాద్ అనే వ్యక్తి అమానుషంగ, అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేయటం దారుణమని, యావత్ సమాజం ఖండిస్తుదన్నారు. హమారా ప్రసాద్‌పై చట్టపర చర్యలు తీసుకోవాలని పిడియాక్టు కింద కేసు నమోదు చేయాలని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అశాంతి ఘటనలు, అరాచకపు శక్తులు పెరిగినట్లు దీన్ని ప్రభుత్వం కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్‌ను విమర్శించిన హమారా ప్రసాద్‌పై చట్ట పర చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస్కి శంకర్‌గౌడ్, టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు వై.నాగేశ్వర్‌గౌడ్, ఎం.మహేందర్‌యాదవ్, తుంకి బిక్షపతి, గడ్డం రమేశ్, రాజయ్య, ఊరడి వెంకటేశ, గణేశ్, శంకర్, ఆనంద్, రాజు, బిక్షపతి,అంజనేయులు, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో దూకుడు పెంచిన బీజేపీ

### - కలుపుగోలుగా వెళ్తున్న ఆ ముగ్గురు
### - వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు

**తాండూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో బీజేపీ పార్టీ దూకుడు పెంచింది. పార్టీ బలోపేతానికి ఆ ముగ్గురు మూల స్థంభాలుగా కలుపుగోలుగా వెళ్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆది నుండి పార్టీని పట్టుకొమ్మలా పనిచేస్తున్న పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి రమేష్‌కుమార్‌తో పాటు ఇటీవల పార్టీలో చేరిన మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, యువనాయకులుగా పేరొందిన నరేష్ మహారాజ్‌లు పార్టీకి మూల స్థంబాలుగా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పథకం ప్రకారం క్షేత్రస్థాయి నుండి నాయకత్వాన్ని సన్నద్దం చేస్తున్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమం, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు, గ్రామ స్థాయిలో మీటింగ్‌లతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇటీవల తాండూరులో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ల ద్వార కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా ప్రణాళికలను రూపొందించారు. అయితే, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న యు.రమేష్‌కుమార్ కష్టకాలంలో పార్టీకి పెద్దదిక్కుగా మారి ముందుకు నడిపిస్తూ వచ్చారు. ప్రస్తుతం తాండూరు అసెంబ్లీ స్థానం నుండి ఆయనకే పార్టీ టికెట్ ఇస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల ముందు కూడా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన రమేష్‌కుమార్‌ను పక్కన నెట్టిన పార్టీ అధిష్టానం చివరి నిమిషంలో పార్టీలో చేసిన ఎన్ఆర్ఐకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత నారాజ్ అయ్యారు. ప్రస్తుతం తాండూరులో బీజేపీ పార్టీకి పెద్ద దిక్కులా అన్నీ తానై రమేష్ ముందకు నడిపిస్తున్నారు. ఈ సారీ అసెంబ్లీ ఎన్నికల్లో ఖచ్చితంగా తాండూరులో బీజేపీ జెండా ఎగురవేయాలని పట్టుదలతో పనిచేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడ అదే ఉత్సాహంతో ముందుకు నగుస్తున్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న బీడి టీం అధికారులు

## అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనబడితే సమాచారం ఇవ్వాలి

### ఎస్‌పి ఎన్.కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, పిబ్రవరి 11,ప్రభాతవార్త:** ఎక్కడైన అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనబడితే పోలీసులకు సమా చారం ఇవ్వాలని జిల్లా ఎస్‌పి ఎన్.కోటిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి కోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం జిల్లా (బాంబ్ డిస్పోజల్ ) బీడి టీం అధికారులు వికారాబాద్ పట్టణంలోని బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌లో, మార్కెట్‌లో, ప్రజలు గుంపులు ఉండే అన్ని చోట్ల తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా బీడి టీం అధికారులు తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ఇక ముందు జిల్లాలో అకస్మాత్తుగా తని ఖీల కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. జిల్లాలో ఎక్కడైన అనుమానస్పదమైన వస్తువులు గాని, వ్యక్తులు గాని, సూట్‌కేసులు తదితర ఏవైన కనబడితే వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికా రులకు, 100 డయల్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## హమారా ప్రసాద్‌ను బహిరంగంగా ఉరితీయాలి



ఘట్‌కేసర్‌లో రాస్తారోకో చేస్తున్న దళితసంఘాల నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** అంబేద్కర్‌ను చంపేవాడినని అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు నమోదు చేసి శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో శనివారం హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో రహదారిపై బైఠాయించి రస్తారోకో చేశారు. రామాయణం, మహాభారతంలో అంటరానితనం, అస్పృశ్యతను వ్యతిరేకిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ 'రిడిల్స్ ఇన్ హిందూయిజం' అనే పుస్తకాన్ని రచించారని ఆపుస్తకం రాసినప్పుడు నేను బ్రతికి ఉంటే ఆరోజు మహాత్మాగాంధీని గాడ్సే కాల్చిచంపినట్లుగా అంబేద్కర్‌ను కూడా చంపేవాడినని అంటూ హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అతనిపై పీడీ చట్టం పెట్టి దేశద్రోహం కింద కేసు నమోదు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు. మతోన్మాదులను బహిరంగంగా ఉరి తీస్తే గాని అంబేద్కర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయరని ప్రభుత్వం వెంటనే హామారా ప్రసాద్‌ను శిక్షించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్రి శ్రీశైలం, పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్, నాయకులు నర్సింహ్మా, బాలయ్య, రమేశ్, రాందాస్, సాయిలు, నారాయణ, బాబురావు, శివకుమార్, సుధాకర్, నవీన్‌కుమార్, మహిపాల్, గణేశ్, నర్సింగ్‌రావు, ఆనంద్, ఏలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శతావధానంలో తాండూరు కవులు

**పెద్దేముల్, పిబ్రవరి 11,ప్రభాతవార్త:** శ్రీ దత్తగిరి మహరాజ్ శతజయంతి మహోత్సావాలను పురస్కరించుకొని డా.ములుగు అంజయ్యచే నిర్వహిస్తున్న శతావధానంలో తాండూరుకు చెందిన ఉపాధ్యాయులు, కవులు వడిచెర్ల సత్యం, కరణం మాణిక్‌రావు, తూర్పు బస్వరాజ్‌లు పుచ్ఛకులుగా పాల్గొని అవధానికి ప్రశ్నలు వేసి కార్యక్రమాన్ని, సభికులను ఆకట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లో గత మూడు రోజులుగా శ్రీ అవదూత మహరాజ్ మాతృశ్రీ అనసూయ మాతల అధ్వర్యంలో జరు గుతున్న సభలో కవులు, పండితులు, సంబంధించిన ప్రశ్నలకు శతావధాని డా.ములుగు అంజయ్య సందర్భోచితంగా రకార కాల చందస్సులో చక్కని పద్యాలు, గేయాలు, సమస్యా పూరణాలు చెప్పి అందరిని అలరించారు. వ్యా ఖ్యాన కర్తలుగా డా.తూర్పు మల్లారెడ్డి అప్రస్తుత ప్రసంగకులుగా పాలమూరుకు చెందిన ప్రానేష్ గంటా మనోహర్‌రెడ్డి వ్యవహరించారు.వివిధ ఆవృ త్తులుగా జరిగిన కార్యక్రమంలో ' పాదంబులు లేక నరుడు పర్వత మెక్కెన్ ' "అనే సమస్యను వడిచెర్ల సత్యం, అవధానం వల్ల సామాజిక ప్రయోజనం ఎంత అనే అంశాన్ని కరణం మాణిక్‌రావు, భాగవతం అందించే విలువలు అనే అంశాన్ని తూర్పు బస్వరాజ్‌లు ప్రశ్నలు వేయగా అవధాని ములుగు అం జయ్య అధ్భుతమైన పద్యాలను ఆశువుగా చెప్పి సభను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో మణిపూసల రామాయణ కర్త టి.ఆశీర్వాదం,డా.పర్యాద సరళ, రాపోలు వెంకటేశం, పసుల హనుమంతు, అవుసలి వీరబ్రహ్మం, తెలంగాణ రాష్ట్రంలోని భక్తులు, కవులు, రచయితలు, పండితులు తదితరులు పాల్గొన్నారు.



తాండూరు కవులు సత్యం, మాణిక్‌రావు, బస్వరాజ్‌లు

## 13న జాతీయరహదారి దగ్బంధం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిఆర్‌పీఎస్ నాయకులు

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 11, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బిజెపి ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా ఈనెల 13న తలపెట్టిన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి దగ్బంధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కేశపాగ రాంచందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో శనివారం జాతీయ రహదారి దిగ్బంధంకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని వాగ్దానం చేసి నయవంచనకు గురిచేసిందని మాదిగ యువత, విద్యార్థులు పెద్దఎత్తున విజయవాడ రహదారిని దిగ్బంధం చేయాలని ఆయన కోరారు. మాదిగల అభివృద్ధికి విరోధి ఆటంకమైన బిజెపికి తగిన రీతిలో గుణపాఠం చెప్పాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఏనూతల నాగేశ్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు బచ్చలికూర స్వామి, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పంగ ప్రణయ్‌కుమార్, సగ్గు శివకుమార్, మండల నాయకులు మోత్కుపల్లి శ్రీనివాస్, మొల్గురం నరేందర్, సాయిలు, గద్దల రవి, మహేశ్, భాను, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా ధరణి సమస్యలు పరిష్కారం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల తహసీల్దార్ కార్యలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహసీల్ధార్ షర్మిల తెలిపారు. మండల ప్రజలు,రైతులు ప్రతి సోమవారం ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 2గం టల వరకు స్థానిక తహసీల్ధార్ కార్యలయంలో ధరణి సమస్యల గురించి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ఏమైన ఉంటే భూమికి సంబంధించిన పత్రాలను తీసుకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. కావున ఈ ఆవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



మాట్లాడుతున్న తహసీల్ధార్ షర్మిల

# శామీర్‌పేట మండల కాంగ్రెస్ కార్యవర్గం

### టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి సమక్షంలో ఎంపిక



శామీర్‌పేట మండల యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన భూమిరెడ్డి నవీన్‌రెడ్డిని సన్మానించిన టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంను, మండల పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులను పార్టీ నాయకులు ఎన్నుకోవటం జరి గిందని శామీర్‌పేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాస్కి శంకర్‌గౌడ్ తెలిపారు. శనివారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్. హరివర్ధన్‌రెడ్డి సమక్షంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస్కి శం కర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యవర్గం, అనుబంధ కమి టీలకు ఎన్నికయ్యారు. శామీర్‌పేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా భూమిరెడ్డి నవీన్‌రెడ్డి ఎన్నికయ్యారు. అదే విధంగ శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులుగ యాస్కి శంకర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్లుగ తుంకి బిక్షపతి, గడ్డం రమేశ్, ముద్దం ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్.రమేశ్, ఎస్.జశ్వంత్‌రెడ్డి, ఎం.అమరేందర్, ప్రధాన కార్యదర్శిలుగ భరత్, గులాల్‌సింగ్, కార్యదర్శిలుగా బి.భాస్కర్‌రెడ్డి, షేక్‌మోమిన్, నక్క మహేశ్‌గౌడ్, ఆహ్మద్, కోశాధికారిగ నేమూరి అర్జున్‌గౌడ్, సలహాదారులుగ తుంకి మల్లేశ్, వై.బిక్షపతిలు ఎన్నికయ్యారు. అదే విధంగ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఊరడి వెంకటేశ్, సోషల్ మీడియా అధ్యక్షులుగా సందని ఆనంద్, మండల రైతు అధ్యక్షులుగా వై.నాగేశ్వర్‌గౌడ్, బిసి సెల్ అధ్యక్షులుగా ఎ.భాస్కర్‌గౌడ్, ఎస్టీసెల్ అధ్యక్షులుగా రూప్‌సింగ్, సేవాదళ్ అధ్యక్షులుగ కొమ్ము వినోద్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగ సయ్యద్ ఇనాయత్ లు ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శిగ జి. వేణుగోపాల్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, తుంకి మల్లేశ్, వై.నాగేశ్వర్‌గౌడ్, గడ్డం రమేశ్, యు.వెంకటేశ, పలు వురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. దీనికి ముందుగ మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస్కి శంకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనిలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి పాల్గొని హాథ్ సే హాథ్ జోడో యాత్ర మండలంలో నిర్వహించే విష యంపై చర్చించారు. మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గంను ఎన్ను కోవటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఇన్సు రెన్సు విషయంపై చర్చించి కార్డులను బూత్ నమోదు వారికి అప్పగించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేయాలన్నారు. ప్రజల్లో ఉండే నాయకులనే పార్టీ గుర్తిస్తుందని అందుబాటులో ఉండాలని హరివర్ధన్‌రెడ్డి సూచించారు. మండల కార్యవర్గం, అనుబంధకమిటీల వారు కాంగ్రెస్ పార్టీని మరింత ఉత్సాహంగా పని చేసి పార్టీని పటిష్టం చేయాలని ఆయన సూచించారు. వివిధ గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను చైతన్యం చేయటానికి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శామీర్‌పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమిరెడ్డి నవీన్‌రెడ్డి (మురహరిపల్లి) పేర్కొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందున మండల నాయకులకు, సహకరించిన వారికి నవీన్‌రెడ్డి దన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి యువతను ప్రోత్సహించనున్నట్లు, కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తామని ఆయన తెలిపారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



సురేష్‌రెడ్డిని పరీక్షిస్తున్న వైద్యురాలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ ఆర్యవైశ్య సంఘం కమిటీ హాల్లో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులను అభినందించారు. ఈ వైద్య శిబిరం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇతర సంఘాల సంస్థలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలుఅందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కమిటీ అధ్యక్షుడు కృష్ణమోహన్, రమేష్ టీవీ9, సభ్యులు రుద్రావఝుల సంజీవరావు, చక్రధారి శ్రీరాంశర్మ, నిట్టల సుబ్రహ్మణ్యం, రాచపూడి ప్రభాకర్ శర్మ, హరి రాఘవేంద్రశర్మ, దుర్గా నాగమోహన్, సీఎంఆర్ ఆసుపత్రి పీఆర్ఓ దుర్గాప్రసాద్, డాక్టర్లు ప్రవళిక, రియాజ్, మధు, వైద్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి

**కరస్పాండెంట్ సుభాష్‌గౌడ్**



విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న కరస్పాండెంట్ సుభాష్‌గౌడ్, రాజేశ్వర్ రెడ్డి

మలక్‌పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సుభాష్‌గౌడ్ అన్నారు. శ్రీవాణి బాలికల జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని మలక్‌పేటలోని నూర్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను చేపట్టాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు, తమ కళాశాలకు మంచి పేరును తీసుకురావాలన్నారు. కళాశాల ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ బోధన సిబ్బందితో అధునాతన పద్దతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, రత్న, హమీద్ ఖాన్, రాములు, శృతి, కుమార్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి



పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా కొలన్ సత్యనారా యణకు నియామక పత్రం అందజేస్తున్న సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : పద్మశాలిల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శనివారం రహ్మత్‌నగర్ ఎస్‌పిఆర్‌హిల్స్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కొలన్ సత్యనారాయణను గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఇందుకు గాను అధ్యక్షులు కత్తుల సుదర్శన్ చేతుల మీదుగా కొలన్ సత్యనారాయణ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు కత్తుల సుదర్శన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న పద్మశాలిలను రాజకీయంగా ఆర్థికంగా చైతన్యవంతులను చేయాలని తమకు రావలసిన రాజకీయ వాటా కోసం రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని కోరారు. వారంలో రెండురోజులు నగరంలోని ప్రతి డివిజన్‌లో పర్యటనలు ఉంటాయని అన్ని డివిజన్‌లలో కమిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యక్షునిగా నియమించబడ్డ కొలన్ సత్యనారయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈపదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని తాను పద్మశాలిల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు అన్ని కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా తన వంతు తోడ్పాటు ఎపుడు ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రాజునేత, విజయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గోల్నాక కార్పొరేటర్ లావణ్యకు అభినందనలు



దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌కు మొక్కను అందజేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బంది

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్ కార్పొరేటర్‌గా దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం డివిజన్ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ సినీయర్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు వారు మొక్కలను బహుకరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ లావణ్య శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో గోల్నాక డివిజన్ మరింతగా అభివృద్ధి చెందాలని, ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం కాగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్కెబాబు, నర్సింగ్‌యాదవ్, మధు, గోపాల్‌రెడ్డి, గోపాల్, రాజు, రవి, సోమేష్, యూసఫ్, ఆజార్, ఉమేష్, లక్ష్మణ్‌మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఆమె అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండేళ్ల పదవీ కాలం ఎంతో సంతృప్తి నిచ్చింది

**డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి**



కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రెండేళ్ల పదవీ కాలం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌ను అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. తార్నాక, లాలాపేట్, శాంతినగర్, మాణికేశ్వరీనగర్ తథితర ప్రాంతాల్లో రూ. 50 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రూ.6 కోట్లతో స్విమింగ్ పూల్, మరో రూ.6 కోట్లతో మల్టిపర్‌పస్ హాల్ నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. ఓ.యూ క్యాంపుల్లోని 9 బస్తీల వాసులకు, చంద్రబాబునాయుడు నగర్ లల్లో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించాలనే కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా పాష, యాకూబ్ షరీఫ్, ఆనంద్‌కుమార్, అలి, ఫయాజ్, నగేష్, లక్ష్మారెడ్డి, జహీర్ తథితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కాలనీ పార్కు పరిశీలన



మొక్కలకు నీటిని పడుతున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేటీఆర్ కాలనీ పార్కును శనివారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి సందర్శించి మొక్కలను నాటారు. అనంతరం పార్కులో జరుగుతున్న వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ స్పోర్ట్స్ స్పేస్, ప్లాంటేషన్ తదితర అభి వృద్ధి పనులను పరిశీలించారు. పార్కుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు వాకలపూడి రవికిరణ్, రాజేశ్వరి చౌదరి, టీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, పద్మ, సబితారెడ్డి, రామకృష్ణ, కేటీఆర్ కాలనీ సభ్యులు వైజయంతి మాల, రాజశేఖర్, శేషగిరి, అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టాలెంట్ ఎక్స్‌పో



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధి సూరారం కాలనీలోని కృషి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు స్టూడెంట్ టాలెంట్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభతో రూపొందించిన నమూనాలను ప్రిన్సిపల్ శ్యామ్ ప్రసాద్‌కు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తమప్రతిభను చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి లక్ష్యం: పవన్



పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉపేందర్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:డివిజన్ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కార్పొరేటర్‌గా పవన్‌కుమార్ ప్రమాణస్వీకారం చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి డివిజన్ ప్రధానకార్యదర్శి యు.రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, తలపాగా చుట్టి ఖడ్గాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ప్రవీణ్, పవన్ పాల్గొన్నారు.

## రాజాసింగ్‌కు వ్యతిరేకంగా ఫ్లెక్సీల ఏర్పాటు




ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌కు వ్యతిరేకంగా పెక్సీవద్ద మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

గోషామహల్, ఫిబ్రవరి 11ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యులు టి.రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నియోజకవర్గలోని పలు కూడళ్లలో వ్యతిరేకంగా ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. కోఠిలోని ప్రధాన కూడళ్ల వద్ద బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాజాసింగ్‌కు 1000 కోట్ల సవాలు ప్రతి సవాలు విసిరారు. రాజాసింగ్ 1000 సార్లు దండాలు పెట్టి1000 కోట్లు పంచినా ఓట్లు వేయరన్నారు. నియోజకవర్గంలో రాజాసింగ్ 9ఏళ్ల కాలంలో ఏం అభివృద్ధిచేశారని ప్రశ్నించారు. హిందుత్వం, మతం పేరును అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రజల మధ్య విద్వేషాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తారన్నారు. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకురాలు శీలం సర్వసతిఆర్య, ఆర్.ఎ. వినోద్‌కుమార్, కావేటిసందీప్ దర్శన్, బద్రీ, నాయక్ పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం

**బిజెపి నేత పల్లపుగోవర్ధన్**



ఫిలింనగర్ దీన్‌దయాల్‌నగర్‌బస్తీలో పర్యటిస్తున్న పల్లపు గోవర్ధన్

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం అవుతున్నాయని బిజెపి నేత పల్లపుగోవర్ధన్ ధ్వజమెత్తారు. శనివారం ఫిలింనగర్ దీన్‌దయాల్‌నగర్ బస్తీలో డబుల్ బెడ్‌రూంలు ఇప్పిస్తామని చెప్పిన ప్రభుత్వ స్థలం వద్ద, నేతలు కార్యకర్తలతో పర్యటించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకర్గంలోని ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఫిలింనగర్‌లోని దీన్‌దయాల్‌నగర్ బస్తీ, జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 46లోని అంబేద్కర్ నగర్ బస్తీ, నందగిరి హిల్స్, గురబ్రహ్మనగర్ బస్తీల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాజేయాలని చూస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు రాజకీయ వత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న ఎం.రాంచరణ్‌దాస్

సైఫాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌పై హమరా ప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఆనేక మంది బిఎస్‌పి కార్యకర్తలు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చాట్ల చిరంజీవి, సికింద్రాబాద్ అధ్యక్షుడు సునీల్, చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎం.రాంచరణ్‌దాస్ తదితరులు మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు తరుచూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం ప రిపాటిగా మారిందన్నారు. ఈ తరుణంలో దళితులంతా ఐక్యంగా ఉండి ఇలాంటి సంఘటనలు ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా మనకు గోప్ప రాజ్యాంగాన్ని అందించారని, ఈ రాజ్యాంగం అందరికి వర్తిసుందని, రాజ్యాంగం అమలు వల్లనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి అధికార ప్రతినిధి అరుణ్‌క్విన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోదీ ఫోటో పెట్టాలి

**దొడ్డు బియ్యం కాదు సన్న బియాన్ని పంపిణి చేయాలి**



రేషన్‌షాప్‌లో బియాన్ని పరిశీలిస్తున్న జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య ప్రజలకు ఉచితంగా సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకుని దొడ్డుబియ్యాన్ని పంపిణి చేస్తున్నదని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్ ఆరోపించారు. శనివారం ఆమె డివిజన్‌లోని స్థానిక ప్రజలతో కలిసి విఠల్‌వాడిలోని రేషన్‌షాప్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. మహమ్మారి కరోనా వైరస్ దేశాన్ని అల్లకల్లోలం చేసినందున పేద, మధ్య తరగతి ప్రజలను అదుకునేందుకు గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా ఉచితంగా సన్న బియాన్ని పంపిణి చేస్తున్నదని ఆమె స్పష్టం చేశారు.

## కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లో సంక్షేమమేదీ?




ప్రసంగిస్తున్న పీఎంసి జాతీయ కన్వీనర్ సత్యబాబుబోస్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023–24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులు, ఆదివాసీలు, రైతులకు సంబంధించి సంక్షేమం పట్టని బడ్జెట్‌గా ఉందని పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ సబ్యబాబుబోస్, రైతు స్వరాజ్యవేదిక నేత కన్నెగంటి రవి, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ, తెలంగాణ ఆగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం అధ్యక్షతన 'పోస్ట్ బడ్జెట్ కన్సల్టేషన్' అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులకు సంబంధించిన ప్రాధాన్యాలు కావాలని, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు, పరిశోధకులకు, అలాగే డ్రిప్ ఇరిగేషన్ తదితర రంగాలకు కేటాయింపులు పెరగాలన్నారు. మౌంట్‌ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వర్గీస్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, డీజీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పి.శ్రీనివాసులు, కె.ఉమాదేవి, తెలంగాణ ఆగ్రినెట్‌వర్క్ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం, వై.మధుబాబు, రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణలో అతిపెద్ద మార్కెట్ యార్డుగా అవతరించిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటుపడి మార్కెట్‌కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇటీవల బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం శనివారం బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు నూతన చైర్మన్ ఆర్.హారిక ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు బత్తుల నారాయణ, మీనా భాస్కర్, దేవులపల్లి శ్రీను, షేక్ నయీం, గిరిధర్, భాస్కర్ ముదిరాజ్, సుషాంత్, జవహర్‌లాల్, ప్రభాకర్, గౌతమ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డి.కె.అరుణ

మలక్‌పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: దంతాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ అన్నారు. మూసారాంబాగ్‌లోని అరుణ డెంటల్ క్లీనిక్‌లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, బొక్క భాగ్యలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ కార్తీక్ రెడ్డిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, బొక్క మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన ఉపాధ్యాయ: చింతల



ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న చింతల సురేందర్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:నాగోల్ బిజెపి కార్యాలయంలో పండిట్‌దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రాభివృద్ధికి బాటలు వేసే ఏకాత్మ మానవవాద సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన మహనీయుడు ఉపాధ్యాయ అన్నారు. ప్రభుత్వ పథకాల తొలి ప్రయోజనం అట్టడుగు వ్యక్తికి చేకూరాలన్న అంత్యోదయ భావన రూపొందించిన పేదల పక్షపాతి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి ప టిష్ట పునాదులు వేసిన సమర్థ నిర్వాహకుడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దప్పు రాజు, బాలకృష్ణగౌడ్, ఐలయ్య పాల్గొన్నారు.

## విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధమును విజయంతం చేయాలి : ఇటుక శ్రీకిషన్



పికెట్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఇటుక శ్రీకిషన్ మాదిగ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్ట భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 13వ తేదీన హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్బందం కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు మాదిగ ఉప కులాలన్నీ పాల్గొనాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన గోడపత్రికను శనివారం పికెట్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రొట్టెల సునీల్ మాదిగ, మంద మధుకర్ మాదిగ, అజిత్ కళ్యాణ్, వాల్మీకి అజిత్ కళ్యాణ్, బేగరి నర్సింహా, శ్రీకాంత్ మాదిగ, విష్ణుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో బహుజనులకు జ్ఞానం అందకుండా చేసింది ఆధిపత్యకులాలే

**ప్రొఫెసర్ కాశీ**



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కాశీం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఆధిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయపార్టీలు కావడం మూలంగానే 85శాతం బహుజన ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సు దండి వెంకట్, కె.పర్వతాలు, పి.కోటేశ్వరరావు అధ్యక్షత జరిగింది. బహుజన శ్రామికవర్గ ప్రణాళిక ముసాయిదాపై ప్రొఫెసర్ కాశీం మాట్లాడారు. కేవలం 15శాతం ఉన్న ఆధిపత్య కులాలకు చెందిన కొద్దిమంది పెట్టుబడిదార్ల దోపిడీ మూలంగానే 85శాతం ఉన్న బహుజన ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. కుల వ్యవస్థ నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, బహుజన పొలిటికల్ సెంటర్ రూపొందించిన బహుజన శ్రామికవర్గ ప్రణాళిక అన్ని కమ్యునిస్ట్ పార్టీల ప్రణాళికల కంటే సరళంగా ఉందన్నారు. బహుజన శ్రామికవర్గ సిద్ధాంత ముసాయిదాను కవి, రచ యిత జూపాక సుభద్ర ఆవిష్కరించి ప్రసంగించారు.

## ప్రత్యేక ప్రణాళికతో గచ్చిబౌలి డివిజన్ సమగ్రాభివృద్ధి

**కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి**



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని పనిచేస్తూ గచ్చిబౌలి డివిజన్ సమగ్ర అభివ ృద్ధికి బాటలు వేస్తున్నామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో గల కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరాలుగా డివిజన్ అభివ ృద్ధికి తీసుకున్న చర్యలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్‌లో గత సంవత్సర కాలంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారీ ఎత్తున అభివ ృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. రాజకీయాలతో సంబంధం లేకుండా కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాల నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యుడు రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీల సహకారంతో డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నామని అన్నారు. ముఖ్యంగా గత సంవత్సర కాలంగా డివిజన్ పరిదిలో 35కోట్ల రూపాయల నిధులతో అభివ ృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని, మరో 40 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పనులు కొనసాగుతున్నాయని అన్నారు. గత ఎన్నికల సమయంలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు క్రిష్ణముదిరాజ్, నాయకులు గంగల రాధాక్రిష్ణయాదవ్, హనుమంతునాయక్, వరలక్ష్మి ధీరజ్, శివసింగ్, తిరుపతి, దయాకర్, కిషన్, మహేశ్వరీ, ఇంధిరా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముగియనున్న బస్తీ అధ్యక్ష, కార్యదర్శిల నామినేషన్ల పర్వం



బస్తీ కమిటి నామినేషన్ పత్రాన్ని అందచేస్తున్న ఎన్నికల కమిటి ప్రతినిధులు

బేగంబజార్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: హరిజన అభ్యుధయ సంఘం స్వామి వివేకనంద నగర్ బస్తీ కమిటి ఎన్నికల అధ్యక్ష పదవికి రెండు నామినేషన్లు ఇద్దరు వ్యక్తులు తీసుకువెళ్లినట్లు ఎన్నికల ప్రతినిధులు ఎం.ప్రభాకర్, జె.నాగరాజు, పి.మహేం దర్, పి. సురేందర్ తెలిపారు. వారు మాట్లాడుతూ హరిజన అభ్యుధయ బస్తీ కమిటి ఎన్నికల నామినేషన్ ధరఖాస్తు ఆదివారం పర్వం ఉదం 10గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు ముగుస్తుం దన్నారు. 13వ తేదిన విత్‌డ్రా, అధ్యక్ష, కార్యదర్శి బరిలో ఉన్న అభ్యర్దులకు గుర్తింపు కేటాయించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రతినిధులు సిహెచ్.యాదగరి, కె.బాల్‌రాజ్, బి.ప్రేమ్ కుమార్, ఎస్.మురళీచిన న్నబాయ్, నందకిషోర్, జి.సాయికిషోర్, ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ఇద్దరు వ్యక్తులు అధ్యక్ష పదవి నామినేషన్ పత్రాలను తీసుకువెళ్లినట్లు తెలిపారు



అంతర్జాతీయ రాయబారి మహ్మద్ ఉజ్జామన్‌కు నగరంలో ఘనంగా సన్మానించారు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

## భక్తి శ్రద్ధలతో మహాపడిపూజ

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో శనివారం శివ స్వాములు భక్తి శ్రద్ధలతో జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆందాలు శుభాష్ శివస్వామి గృహంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహించినట్లు గురుస్వామి కమ్మరి భూపాలచారి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు పూజ కార్యక్రమంలో పాల్గొని భజనలు, కీర్తనలు పాడుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గ్రామంలో శివ భక్తుల భజనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, యాదయ్య, రాధకృష్ణ, బుగ్గయ్య, రాంరెడ్డి, వెంకటరాములు, లింగం, అంజి, వెంకటేష్, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఫీడ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి



దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య

**యాచారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

కిసాన్ ఆగ్రో కంపెనీ పేరుతో పెద్ద ఎత్తున కాలుష్యాన్ని విడుదల చేసు _న్న పరిశ్రమను వెంటనే మూసివేయాలని పర్యావరణవేత్త, ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన సిపిఐ మండల కార్యదర్శి మస్కు సంజీవతో కలిసి మాట్లాడుతూ విపరీతమైన దుర్వాసనతో ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తున్న బొక్కల పరిశ్రమలపై కాలుష్య నియం త్రణ మండలి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, కంపెనీ మూసివేయాలని డిమాండ్ చేశారు. ఫీడ్ కంపెనీ పేరుతో జంతు కళేబరాల వేస్టేజ్‌ను తీసుకువచ్చియ ప్రాసెసింగ్ చేయడం వలన మం డలంలోని కొత్తపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుందని గ్రామస్తులు పది రోజులుగా చేస్తున్న ఆందోళనకు వారు పూర్తి మద్దతును తెలియజేశారు. కంపెనీని మూసి వేయడంతో పాటు అక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు. కంపెనీ నుండి వచ్చే దుర్వాసన వలన రైతులు వ్యవసాయం చేయ కుండా పొలాలను బీడుగాగా వదిలేశారన్నారు. కంపెనీ యాజ మాన్యం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని, కంపెనీ యాజమాన్యంపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు గ్రామస్తులతో కలిసి కంపెనీ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్, విప్లవ్‌కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, జంగయ్య, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలి

**-తాలూకా బిసి సంఘం నాయకుల డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంను వెంటనే ప్రారంభించాలని తాలుక అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరాలు గడుస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టకపోవడంతో గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వ తీరును అయన విమర్శించారు.మొదటి విడతలో డబ్బులు డీడీల రూపంలో కట్టిన వారికి ఇప్పటి వరకు గొర్రెలను పంపిణీ చేయలేదని,సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు.అధికారు,దళారీలు బాగుప్డారే తప్ప గొర్రెల కాపరులకు ఎలాంటి లాభం జరగలేదని అయన అన్నారు.ప్రభుత్వ ఇచ్చిన మాట ప్రకారం వెంటనే గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బల్ల యదగిరి పటేల్,వెంకటేష్ యాదవ్,బిసి సంఘం నాయకులు సాయిలు తదితరులు పాల్గోన్నారు.

## నర్సాపూర్ కోర్టులో 5 వేల కేసులు పరిష్కారం

**నర్సాపూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కక్షిదారులు పంతాలకు పోకుండా రాజీ కుదుర్చుకొని కలిసి మెలిసి ఉండాలని, చైర్మన్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్, జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌అదాలత్‌లో 5వేల కేసులు పరిష్కారమయ్యాయి, ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలకు కక్షిదారులు కోర్టుల చుట్టు తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీ కుదుర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి సత్యనారాయణ, సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్, శివ్వంపేట ఎస్ఐ రవికాంత్ రావు, సీనియర్ న్యాయవాది ఎండి జాఫర్‌అలీ, న్యాయవాదులు జి. శ్రీని వాస్‌గౌడ్, ఖాజా మోహినోద్దీన్, ఏ.శ్రీనివాస్, కె.ఏ శ్రీనివాస్, ఎ.ప్రకాష్, స్వరూపరాణి, ఆనంద్‌కుమార్, సుధాకర్, నాగరాజు, మధుశ్రీ, రాజు నాయక్, కోర్టు సూపరిండెంట్ జంగా శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ రాథోడ్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ రాథోడ్ పేర్కొన్నారు. బుధవారం నర్సా పూర్‌లో జాతీయ యువజన కాంగ్రెస్ అద్వర్యంలో చేపడుతున్న యూత్ జోడో భూత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్బంగా యూత్ జోడోభూత్ జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్బంగా శివరాథోడ్ మాట్లాడుతూ యూత్ జోడో భూత్ జోడో కార్యక్రమంలో బాగంగా గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ ను భలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైజర్, అసెంబ్లీ అధ్యక్షులు రియాజ్ అలీ, ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాగౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జ్ మల్లేష్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్‌కుమార్, నాయకులు వసీం, ధన్‌సింగ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింట సౌభాగ్యం

**జనప్రభంజనంతో వీర్లపల్లి శంకర్ అడుగులు**
**హాత్ సే హాత్ జోడో యాత్రకు జననీరాజనం**

**నందిగామ ఫిబ్రవరి11,(ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమిచ్చిన,దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగధనుల కుటుంబమైన ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింట సౌభాగ్యం వస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ప్రజల కష్టాలు తెలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టి,ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చెపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు వీర్లపల్లి శంకర్ జన్మస్థలమైన వీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ చిందం రాములమ్మ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారుతులిచ్చి విజయ తిలకందిద్ది స్వాగతం పలికారు.అప్పరెడ్డిగూడ గ్రామ యువకులు, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు భాజాభజంత్రీల మధ్య వీర్లపల్లికి స్వాగతించారు స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద భారీ క్రేన్ సహాయంతో గజమాల వేశారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ....మాట తప్పని ,మడమతిప్పని వైఎస్ రాజశేఖర్ రెడ్డి, హయాంలో బడుగు,బలహీన,అల్పసంఖ్యాక వర్గాలకు న్యాయం దక్కిందన్నారు. కాంగ్రెస్ హయాంలో దివంగత మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి హయాంలో 400 ఎకరాల భూమిని దళితులకు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.కుల,మత,వర్గ తారతమ్య బేదం లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. దేశంలో భారీ మార్పులు తేవాలని ప్రగల్బాలు పలుకుతున్న కెసిఆర్ మొదట తెలంగాణ ప్రజల బ్రతుకుల మార్చాలని సొంతపార్టీ దగకొరు అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమ కుటుంబాలను పక్కన బెట్టి తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసి మంత్రి పదవులిచ్చిన కెసిఆర్‌ను బొంద పెట్టడం ఖాయమన్నారు.గడిచిన తొమ్మిదేళ్లలో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టడని విమర్శించారు.డబుల్‌బెడ్‌రూం ఇళ్లు లేవు, నిరుద్యోగ భృతి,ఉద్యోగవకాశాలు ,రైతు రుణమాఫీ,దళితుల మూడు ఎకరాల భూమి, ఫీజురియంబర్స్ మెంట్,దళితుని ముఖ్యమంత్రిని చెస్తానన్న హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు.ప్రభుత్వ సంస్థలను కార్పోరెట్లకు అప్పజెప్పున్న కేంద్రంలో మోడి సర్కారును ,పచ్చి అబద్దాలతో పూటగడుపుతున్న రాష్ట్రంలో కెసిఆర్‌ను వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని పిలుపునిచ్చారు. అప్పరెడ్డిగూడ మీదుగా సాగిన పాదయాత్ర వీర్లపల్లి,మొదళ్లగూడ, మామిడిపల్లి,మాజిద్‌మామిడిపల్లి,శ్రీనివాసులు గూడ,చర్ల అంతిరెడ్డిగూడ, ఈదులపల్లీ, మొత్కుల గూడలలో సాగింది.పాదయాత్రలో పంటచెల్లలో రైతు కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.వీర్లపల్లి పాదయాత్రకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ పాదయాత్రలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగనర్సింలు, ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బాబర్ ఆలీఖాన్,పి. రఘు, చెన్న య్య, శ్రీకాంత్ రెడ్డి,సి. తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి,సీతరాం, మేడిపల్లి, ప్రభాకర్ రెడ్డి,నవాజీ రెడ్డి, మల్లేష్, మద్దూరి సుధాకర్ గౌడ్,అన్వర్ పాష,ప్రభు,శేఖర్‌రెడ్డి, ఎస్.వెంకట్ రెడ్డి,బుగ్గ శ్రవణ్, హరినాథ్ రెడ్డి,మంకాల శ్రీశైలం,రాజశేఖర్,ఎమ్మె సత్తయ్య, మామిడిపల్లి, నవీన్ గౌడ్,సతీష్,అనిల్ రెడ్డి,టి.నవీన్ గౌడ్,నర్సింలు, ముత్యంరెడ్డి, ఆయా గ్రామాల కార్యకర్తలు,అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న వీర్లపల్లి శంకర్

## అబేద్కర్‌ను హేలన చేయడం

# రాజద్రోహంతో సమానం

### పజా సంఘాలు, స్వేరోల డిమాండ్

**మొయినాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగా నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ ను హేలనచేసి మట్లాడటం దేశద్రోహంతో సమానం అని మొయినాబాద్ మండల ప్రజా సంఘాల నాయకులు,ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ వాదులు, స్వేరో ఇంటర్‌నేషనల్ నాయకులు పుల్లగల సురేష్ అన్నారు, ఈ దేశానికి రాజ్యాంగాన్ని అంధించిన అంబేద్కర్ పై అనుచిత వాఖ్యాలుచేస్తు గాంధీని గాడ్సే చంపినట్లు నేను అంబేద్కర్‌ను చంపేవాడినని హేలనచేసి మాట్లాడుతూ విడియోను సోషల్‌మీడియాలో పెట్టి కోట్లాది మంది అంబేద్కర్ అభిమానులను, అంబేద్కర్ వారసుల ఆత్మగౌరవాన్ని కించపరిచారని తెలిపారు, శనివారం వార్తపత్రికతో మాట్లాడుతూ అంబేద్కర్ పై పిచ్చిపిచ్చి కామేంట్లు చేస్తే స్వేరోస్ చూస్తు ఉరుకోదని, అమార ప్రసాద్ ను కట్టీనంగా శిక్షించి, ఉరిశిక్ష వేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, అమార ప్రసాద్‌లాంటి సంఘవిద్రోహ శక్తులు సమాజంలో ఉండకూడదని మృగంలాంటి మనసత్వం కలిగి, కులాల మధ్య చిచ్చుపెట్టి, మతాల మధ్యచిచ్చుపెట్టి, హిరో హిస్సం చూపించడం ఈ మధ్య చాల మందికి ఫ్యాషన్‌గా మారిందన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి కోట్లాది మంది, అంబేద్కర్‌వాదుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన ప్రసాద్‌లాంటి వారిని సమాజంలో ఉండకుడదని డిమాండ్ చేశారు, ఈ దేశానికి దశ, దిశ నిర్దేశంచేసిన బాబాసాహేబ్ అంబేద్కర్ ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించడమే అని, అన్నారు, గతంలో కూడ హమార ప్రసాద్, చాల మందిని కులాల పేరుతో, మతాల పేరుతో హింసించినట్లు యూటుబ్‌లలో కుప్పలు కుప్పలుగా వీడియోలు ఉన్నాయని ఇలాంటి సంఘవిద్రోహ శక్తులకు పాల్పడే ప్రసాద్‌లాంటి జంతువులను ఉరితీయాలని డిమాండ్‌చేస్తున్నారు, అంబేద్కర్ అంటే ఏ మతానికో, కులానికో వ్యతీరేకం కాదని ఈ దేశానికి మార్గదర్శి అంటు, ప్రసాద్ లాంటి కుక్కలు మోరిగితే మేము రోడ్ల మీదికి వచ్చి దర్నాలు చేస్తే వాడు రాత్రికి రాత్రి ఫేమస్ కావాలని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని, ఇలాంటి పనికిమాలిన చర్యల వల్ల అంబేద్కర్‌వాదుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు, హమారా ప్రసాద్‌లాంటి కుక్కలను పెంచి పోషిస్తున్న సంఘాలు, సంస్దలు, వెంటనే భర్తరఫ్‌చేయాలని డిమాండ్‌చేశారు, అసలు ప్రసాద్ వెనుకాల ఉన్నది ఎవరు, ఎవరి దైర్యం చూసుకోని దేవుడిలాంటి అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యాలు చేశాడని ఎవరి అండతో హమారాప్రసాద్‌కు వెన్నుదన్నుగా ఉండి ఎవరు ఈ తతంగానికి తెరలేపారో, ఎవరు ఎనెనకుండి నడిపిస్తున్నారో ఈ సమాజానికి తెలుసని, మా ఇపికను పరీక్షించోదని, ప్రసాద్‌కు పై కటీన చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర మంతా రావణకాష్టంగా మారుతాయని ఈ సందర్భంగా ఎచ్చరించారు, హమార ప్రసాద్ కు కట్టీనమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ వాదులు, ఎమార్పీఎస్, స్వేరోస్, అంబేద్కర్ సంఘాలు, మాల, మాదిగలు ప్రజాసంఘాలన్ని సన్నదమైతున్నాయని, ఈ సందర్బంగా గుర్తుచేశారు,

## స్వామివారి దయతో ప్రతిఒక్కరూ చల్లంగా ఉండాలి

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తిరుమలనాథ స్వామివారి దయతో పరిగి నియోజకవర్గంలో ప్రతిఒక్కరు చల్లంగ ఉండాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు.శనివారం పూడూరు మండలం పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజలో పాల్గొనేందుకు వెళలుతుండగా మార్గమధ్యలోఉన్న రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మ స్వామి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పెద్ద మ్మెంతాల్ గ్రామంలో నిర్వహించిన శివస్వాముల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన పలువురు శివస్వాములు మాలాధారణ చేసి 41రోజులుగా నియమ నిష్ఠలతో ధీక్షలు చేపట్టనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా గ్రామంలో గురుస్వాముల అద్వర్యంలో భారీఎత్తున ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజా కార్యక్రమాలు నిర్వహించగా,వివిధ గ్రామాలనుండి వచ్చిన శివస్వాములు గ్రామ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పడిపూజలో పాల్గొన్న భక్తులకు గురుస్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల పిఎసిఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయసంస్థ డైరెక్టర్ బంగ్ల యాదయ్యగౌడ్, నాయకులు బి నర్సింలు,భాస్కర్‌రెడ్డి,గంగాధర్‌గౌడ్,పలు గ్రామాల శివస్వాములు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన డిడిఎస్ 23వ పాత పంటల జాతర

**-ముగింపు సదస్సులో పాల్గొన్న ప్రముఖులు**

**ఝురాసంగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన 23వ పాతపంటల జాతర ఉత్సవాలు ఆదివారంతో ఘనం గా ముగిసాయి. మండలంలోని మాచ్నూర్ గ్రామంలో నిర్వహించిన ముగింపు సదస్సుకు ముఖ్య అతిథులుగా చండీగడ్ ఫుడ్ ఆండ్ ట్రేడ్ పాలసీ ఎనలిస్ట్ డాక్టర్ దేవీందర్‌శర్మ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సివి రత్నావతి, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ప్రత్యేక అతిథులుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్, ది ఇంగ్లీష్ ఆండ్ ఫారెన్ ల్యాంగ్వేజస్ యూనివర్సిటీ హైద్రాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పంతుకాల శ్రీనివాస్, మాచ్నూర్ గ్రామ సర్పంచ్ జె రాజు, దిశ కంప్యూమర్ మూమెంట్ లీడర్ డి సత్యనారాయణ రాజు, ఐఐటి ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చన పట్నాయక్, హైద్రాబాద్ సీని యర్ జర్నలిస్ట్ ఆకాడమిషన్, డిడిఎసన ట్రేజరర్ డాక్టర్ ఆర్ అఖిలేశ్వరి, శ్రీ షేఖ్ అన్వర్ తదితరులు పాల్గొన్న కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి రుక్మిణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ట్రాస్ట్ వారు చేసిన 20 ఏండ్ల పాత పంటల పండగ సినిమాను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని జాతరను ఘనంగా ముగిసేలా కృషి చేసిన జాతర లీడర్లు చక్కమ్మ, వినయ్‌కుమార్‌లను సన్మానించారు. పాత పంటల ప్రాముఖ్యతపై అతిథులు వివరించారు.

## అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించండి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం చేసిన సర్వేలో అర్హులకు న్యాయం జరగలేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా డబుల్‌బెడ్‌రూంల కోసం జరిగిన సర్వేలో అర్హులను న్యాయం జరగలేదని, రీసర్వే నిర్వహిస్తే రీ సర్వేను సైతం అరు ్హల పేర్లే తొలగించి ఇళ్లు, ఆస్తులుఉన్నవారి పేర్లే జాబితాలో చేర్చారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో అనర్హులను తొలగించి ఆస్థానంలో నిజమైన లబ్ధిదారుల పేర్లను చేర్చాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోఖోలతో పాటు మున్సిపాలిటీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## ఉద్యోగ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఈఎంఆర్ఐ(108) సంస్థ లో ఉద్యోగ నియామకాల కోసం దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం, కో అర్డినేటర్ కుమారస్వామి శనివారం తెలిపారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, పైలెట్(డ్రైవర్) ఎమర్జెన్సీ రెస్పాన్స్ అఫీసర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వారు తెలి పారు. అసక్తిగల అభ్యర్థులు ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఎంసీహెచ్ స్వచ్ఛబడి మీటింగ్‌హాలులో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు జిరాక్సు ప్రతులను తేవాలన్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ

## ఘనంగా పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవంను శనివారం నాడు ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. తేరును ప్రత్యేకంగా పూలతో అలంకరిం చిన తేరుపై అమ్మవారి విగ్రహంను ఉంచి ఆలయం చుట్టూ ఐదుసార్లు ఉరేగింపు నిర్వహించారు. వివిధ రాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులకు తీర్చుకున్నారు.డప్పు చప్పుల్లు మధ్య శివసత్తుల పూనకాల మధ్య రథోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటేష్, మేనేజర్ రాజేందర్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన మా సగల్ల జీవరత్నం అనేవ్యక్తి అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అందుబాటులో లేనందున ఆయన ఆదేశానుసారం తన అనుచరులతో బిఎంఆర్ ఫౌండేషన్ నుండి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. గ్రామ నాయకులు బెన్నూరి అజయ్‌కుమార్, నవీన్‌చారి, అంజనాయులు,సుధాకర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 701 కేసులు పరిష్కారం

**-జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పరిష్కరించదగ్గ కేసులను లోక్ అధాలత్‌లో పరిష్కరించుకోవాలని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు. శనివారం హుస్నాబాద్ కోర్టులో లోక్ అదా లత్ నిర్వహించగా, ఈ కార్యక్రమ ంలో 701 మంది కేసులను పరిష్క రించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి శివరంజిని మాట్లాడుతూ కోర్టులో చిన్న చిన్న భూపంచాయితీలు, భార్యభర్తల పంచాయితీలు, ప్రేమికుల మధ్య తగదాలు, రైతు బ్యాంకు రుణాలు, వ్యక్తిగత రుణాలు వంటి కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు.ఈ మధ్యకాలంలో యువకులు అధిక సంఖ్య లో మధ ్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు ఎక్కువగా పట్టుపడుతున్నారని,చిన్న తప్పే కధా అని వొదిలేస్తే రాను రాను అది పెద్ద తప్పులుగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

**-ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**

**పావన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** క్రీడలు మానసికోల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆరెపల్లిలో దొడ్డ నరేందర్‌దావు, వట్‌పల్లి రజనీకాంత్ స్మారక కబడ్డీ పోటీలను ప్రారంభిం చిన సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి సుపరిచితమైన కబడ్డీ నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని గుర్తు చేశారు. ప్రో కబడ్డీ వల్ల యువతల మరింత ఆసక్తి పెరిగిందన్నారు. టీఎస్పీఎస్సీ సభ్యులు సుమిత్ర, ఎంపిపి అధ్యక్షులు చందన ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ యువత కంప్యూటర్ ఆటలకు పరిమితం కాకుండా క్రీడాప్రాంగణాల్లో ఆటలు ఆడుకుంటే మనసుకు ఉల్లాసం, ఆరోగ్యం దక్కడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనాథ్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, యూసుఫ్‌పేట సర్పంచన దాసు, ఎంపిటిసి సభ్యులు జ్యోతి, సిఐ విజయ్, ఎస్ఐ విజయనారాయణ, పీఈటీలు పాల్గొన్నారు.



తలకు అందేంత ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు

## సమస్యలు ఇక్కడ...
## విద్యుత్ అధికారులు ఎక్కడ..?

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 11,(ప్రభాతవార్త):** రోజు రోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న విద్యుత్ సమస్యలను పట్టించుకునే ఆ శాఖ అధికారుల జాడ కరువైంది. అధికారుల దృష్టికి రాణి సమస్యలు కొన్ని అయితే అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకోని సమస్యలు కో కొల్లోలుగా ఉన్నాయి. జిల్లెడు చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామ పమీపంలో గల కొత్తకుంట చెరువు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రైతుల పొలాలకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ వైర్లను సంబధిత సిబ్బంది సరైన పద్ధతిలో ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యుత్ వైర్లు మనిషి తలకు తగిలేంత ఎత్తులో ఉన్నాయి. విద్యుత్ వైర్లు సరి చేయాలని ఎన్నో సార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైర్లు పూర్తిగ కిందకు ఉండడం వల్లన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై సంబధిత విద్యుత్ అధికారులకు తెలిపితే అప్పుడు ఇప్పుడు అంటు కాలం వెల్లదీస్తున్నారు. ప్రమాదాలు జరిగితే కాని అధికారులు పట్టించుకునెటట్టు లేరని పలువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరి చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## ఐదు ఇళ్లల్లో చోరీ

**ఆందోళనలో గ్రామస్తులు**



దొంగతనం జరిగిన ఇంట్లో చిందరవందరగా పడిఉన్న వస్తువులు

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో ఒకేరోజు ఐదు ఇళ్లలో చోరి జరిగిన సంఘటన చోటుచేసుకుంది.శుక్రవారం నాడు పెళ్ళిలు,ఇతర శుభ కార్యలు ఉండడంతో అదే అదునుగా దొంగలు రెచ్చిపో యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి తాళాలు వేసి ఉన్న ఐదు ఇళ్లను గుర్తించి ఒకేరోజు చోరి చేశారు.మెట్లకుంట గ్రామంలో చోరి నిర్వహించిన దొంగలు బంగారం,వెండి, నగదుతోపాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్ళారు.ఐదు ఇళ్లలో సూమారుగా 7తులాల బంగారం,50 తులాల వెండి,25వేల నగదుతోపాటు,విలువైన వస్తువులు, ఇళ్లముందు ఉన్న 14 కోళ్లను దొంగిలించినట్లు తెలిపారు.గ్రామానికి చెందిన మాల వినోద్ ఇంటిలో 5తులాల బంగారం, 42తులాల వెండి,పిట్ల శ్రీను ఇంట్లో 13వేల రూపాయల నగదు,గుండ్లుళ్ల లక్ష్మి ఇంట్లో 2మసాల బంగారంతోపాటు 10వేల రూపాయలు,రవిందర్ ఇంట్లో తులాం నానుతోపాటు కమ్మలు,చైనాలు,దొంగిలించారు.బాధితులు దొంగతనం జరిగిన విషయంను పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్ఐ నయుమోద్దీన్ గ్రామంలో పర్యటించి వివరాలను తెలుసున్నారు. ఈ దొంగతనంతో గ్రామప్రజలు అందోళన చెందుతున్నారు. పోలీసులు దొంగలను త్వరగా పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రశంసాపత్రాలు అందజేస్తున్న యాజమాన్యం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని సెయింట్ అంథోనీస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో టీచర్లు విద్యార్థిని, విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికితీయడానికి యాజమాన్యం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా ఎస్ఓసిహెచ్ అనే సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొని తమ కళలను ప్రదర్శించారు. ఎస్ఓసిహెచ్ సంస్థ మొదటిసారిగా అంధవృద్దుల కోసం ఒక ఆశ్రామాన్ని స్థాపించబోతుందని ఆసంస్థకు సహాయం అందించడానికి పాఠశాల యాజమాన్యం టీచర్లు, విద్యార్థులకు ఈకార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వివిధ పటలు, నృత్యాలతో ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఓసీహెచ్ వ్యవస్థాపకులు మధుపాల్‌రెడ్డి, సెయింట్ అంథోనీస్ హైస్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు జార్జ్ క్విల్డన్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ వేదికగా అబద్ధాలు మాట్లాడటం సరికాదు

**బెజ్జంకి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** అసెంబ్లీ వేదికగా అబద్దాలను ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తనవైఖరి మార్చుకో వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లా డారు. బీఆర్ఎస్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఎంత మంది దళితు లను అదుకున్నదో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అసెంబ్లీ వేదిక గా ఎమ్మెల్యే బాలకిషన్ దళితులకు 12వందల ఎకరాల భూ పంపిణీ చేశామని అబాద్దాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ భూములను ఖబ్జా చేసే నాయకులకు ఎమ్మెల్యే అండగా నిలుస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇచ్చిన భూములను అభివృద్ధి పేరిట బీఆర్ఎస్ సర్కారు స్వాధీనం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎంత మంది అర్హులకు ఇచ్చారో బహిరంగంగా చెప్పాలని ఎమ్మెల్యేకు సవాలు విసిరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రత్నాకర్‌రెడ్డి, సంపత్, రాజేందర్, దామోదర్, వెంకటేశ్వర రావు, రవి, నాగరాజు, ప్రవీణ్, జహంగీర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు



**సమావేశంలో పాల్గొన్న పలువురు విద్యా వేత్తలు,హాంకాంగ్ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు ఎంపికైన విద్యార్థులు**

చార్మినార్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : విద్యారంగంలో తీవ్రమైన పోటీ నెలకుందని,విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలంగాణ టుడే చీఫ్ సబ్ ఎడిటర్ అనుపమ చ క్రబర్తి, ప్లానెటరీ సోసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ కుమార్‌లు అన్నారు. క్యాట్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అన్వర్ ఆధ్వర్యంలో శనివారం కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. క్యాట్ నిర్వహించిన పోటీ పరీక్షలలో హాంకాంగ్ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు ఎంపికైన విద్యార్థులతో పాటు బెంగుళూరులోని ఇస్రో అంతరిక్ష కేంద్రం సందర్శనకు ఎంపికైన విద్యార్థులకు ఈ సందర్భంగా మోమెంటోలు, సర్టిఫికెట్లు ప్రధానం చేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని తెలిపారు. క్యాట్ ఫౌండేషన్ ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ అన్వనర్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను తమ స్వంత ఖర్చులతో పరిశోధన కేంద్రాలను సందర్శిచటానికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్. ఎస్.అల్తాఫ్ హుస్సేన్, ఘాన్సీబజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి సాహిల్ అక్బర్,న్యూమోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఖలీల్ ఉర్ రెహ్మాన్‌తో పాటు పలు పాఠశాలల కరస్పాండెంట్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అవంతి విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : అవంతి విద్యాసంస్థకు చెందిన ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకలు శనివారం నారాయణ గూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా ఉస్మా నియా యూని వర్సిటీకి చెందిన ప్రొఫె సర్ బి. రెడ్యా నాయక్ పాల్గొని మాట్లా డారు. విద్యార్థులు తమ ప్రతిభను ఉపయోగించుకొని అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని ఉద్బోదించారు. విద్యార్థుల అభివృద్ధిపైనే దేశప్రగతి ఆధారపడి ఉందని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అవకాశాలతో ఏ దేశం వెళ్లిన మాతృదేశాన్ని మరవద్దని సూచించారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న ప్రముఖ గాయకుడు భానుప్రకాష్ మాట్లాడుతూ నేడు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు లక్షసాధనతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని అన్నారు. అవంతి విద్యాసంస్థ హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో అవంతి పిజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.అప్పారావు, ఎంబిఎ హెచ్‌వోడి డాక్టర్ రేణుక, నవీన్ చంద్ర పాల్గొని మాట్లాడారు.



**అవంతి విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న ప్రొ॥రెడ్యానాయక్, భానుప్రకాష్, డాక్టర్ జయప్రద**

# రేసు ముగిసింది

**ఉత్కంఠ భరితంగా సాగిన ఫార్ములా ఈరేస్**

**తరలివచ్చిన సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు**

**రెండురోజులపాటు నగరవాసులను అలరించిన రేసింగ్**




హైదరాబాద్, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ఉత్కంఠ భరితంగా సాగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఈరేస్ విజయవంతంగా ముగిసింది. శనివారం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమైన రేసు గంటన్నర పాటు కొనసాగింది. హుస్సేన్‌సాగర్ తీరంలో 2.8కిలోమీటర్ల నిడివితో ప్రత్యేకంగా నిర్మించిన సర్క్యూట్‌పై మొత్తం 11జట్లు, 22మంది రేసర్లు తమ కార్లను పరుగులు పెట్టించారు. తొలిసారిగా ప్రవేశపెట్టిన అత్యాధునిక జెన్3 కార్లతో గంటకు 322కిలోమీటర్ల వేగంతో రేసర్లు తమ సత్తా చాటుకున్నారు. ఈపోటీల్లో వరల్డ్ ఛాంపియన్‌షిప్ విజేతగా జీన్‌ఎరిన్, నిలిచాడు. ఆతర్వాత స్థానంలో నిక్‌క్యాసిడీ, మూడోస్థానంలో సెబాస్టియన్ బ్యూమి ఉన్నారు. విజేతలకు మంత్రి కెటిఆర్ ట్రోఫీ అందజేశారు.

**రేసింగ్ పట్ల నగరవాసుల్లో భిన్నస్వరాలు..** ఫార్ములా ఈరేసింగ్ పట్ల నగర వాసుల్లో భిన్నస్వరాలు వినిపించాయి. ప్రపంచస్థాయి రేసింగ్ వల్ల ఓవైపు హర్షం వ్యక్తం చేస్తుంటే ...మరో ఈపోటీల వల్ల ఏర్పడిన ట్రాఫిక్ జామ్ నగరవాసులకు చుక్కలు చూపించింది. ఖైరతాబాద్, లక్డీకపూల్, తెలుగుతల్లి ఫ్లైఓర్ పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తం కావడంతో మంత్రి కెటిఆర్ స్పందించారు. ఈరేసింగ్ వల్ల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఏర్పడిన మాట వాస్తవమేనని పెద్దమనస్సుతో క్షమించాలన్నారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చేక్రమంలో కొంత ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో హైదరాబాద్ బ్రాండ్ అంతర్జాతీయ స్థాయిలో మార్మోగుతుందని పేర్కొన్నారు.



**క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్**

**తరలివచ్చిన తారలు**

దేశంలోనే తొలిసారిగా జరుగుతున్న ఫార్ములా ఈరేస్‌ను చూసేందుకు సెలబ్రిటీలు సైతం క్యూకట్టారు. సినీక్రీడా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో అభిమానుల్లో జోష్ కనిపించింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, టాలీవుడ్ యాక్టర్లు రామ్‌చరణ్, సిద్దు జొన్నలగడ్డ, నాగచైతన్య, అఖిల్, మహేష్‌బాబు సతీమణి నమత్రా, కుమారుడు గౌతమ్, జూనీయర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి, నారా బ్రాహ్మ ణి, క్రికెటర్లు సచిన్‌టెండుల్కర్, శిఖర్ దావన్, దీపక్ చావర్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈ పోటీలను చూసేందుకు తరలివచ్చారు.



**నటులు, అకిల్, నాగార్జున, నాగచైతన్య, యశ్, మంత్రి కెటిఆర్, ఆయన సతీమణి శైలు, నగర మేయర్ విజయలక్ష్మి,**



**రామ్ చరణ్, సిద్ధూ**

**అధికారులతో కలిసి వస్తున్న మంత్రి కెటిఆర్**





**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శ్రీరామనగరంలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాంగణంలో సమతా కుంభ్-2023 బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 14వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.**



**ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు**

## మైనార్టీలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి



**సమావేశంలో పాల్గొన్న జామై నిజామియా వైస్ చాన్స్‌లర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్**

చార్మినార్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : మైనార్టీలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని జామై నిజామియా వైస్ ఛాన్సలర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్ అన్నారు.చారిత్రక మీరాలం ఈద్గాలో జామితుల్ మోమినాథ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న ముస్లిం మహిళా సదస్సును శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తప్పకండ చదువుకోవాలని తెలిపారు.పలువురు ముస్లిం మత ప్రముఖులు సదస్సులో ప్రసంగించారు.ఆదివారం కూడ సదస్సు జరగనున్నది. ఈ కార్యక్రమంలో జామితుల్ మోమినాథ్ అధ్యక్షులు డా.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ మస్తాన్ అలీ,ప్రతినిధి డా.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ సాబేర్ పాషా ఖాద్రి,జామితుల్ మోమి నాథ్ ప్రతి నిధులు మహ్మద్ అహ్మద్ పాషా,ముఫ్తీ అబ్దుల్ రహీంలు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బొలేరో వాహనం

### ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

మలక్‌పేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెల్లవారుఝామున సిగ్నల్ వద్ద ఆగి ఉన్న లారిని బొలెరో వాహనం ఢీ కొట్టడంతో అందులో ప్రయా ణిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందగా డ్రైవర్‌కు గాయాలు అయిన సంఘ టన ఛాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఛాదర్‌ఘాట్‌కు వెళ్తున్న లారి మలక్‌పేట డి మార్ట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగడంతో అదే సమయంలో బొలెరో వాహనం ఢీ కొట్టడంతో, బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న కొడాలి నాగార్జున(30) అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ నాగరాజుకు గాయాలు అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## అనుభూతి పొంది రాసేదే ఉత్తమ కవిత్వం : ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కవి తాను అనుభూతి పొంది భావాలకు అక్షర రూపమిస్తే అదే ఉత్తమ కవిత్వమని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్ లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విమలసాహితి సమితి అధినేత, ప్రముఖ కవి జల్ది విద్యాధరరావు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించచిన జాషువా స్మారక కవితల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో ప్రముఖ కవి బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. కవులను సత్కరించిన అనంతరం ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ తెలుగు కవితా ప్రక్రియలో బహువాదాలు ఉన్నప్పటికీ, అన్ని ప్రజాపక్షం ప్రదానంగా సామాజికమితంగా ఉండాలన్నారు. ప్రగతిశీల కవి నిఖిలేశ్వర్ మాట్లాడుతూ భారతీయ భాషల్లో అన్నింటికన్నా అధికంగా తెలుగులో కవిత్వం వస్తోందని అన్నారు. అయితే అనువాద ప్రక్రియ అంతగా లేనందున దేశవ్యాప్తం కావటం లేదన్నారు.

## రెండేళ్లలో చేయగలిగినంత అభివృద్ది చేసాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ంండేళ్లు పూర్తయిన సందర్భంగా చేసిన అభివృద్ధి పనులపై కరపత్రాన్ని విడుదల చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కార్పోరేటర్ సుచిత్రాశ్రీకాంత్‌లు**

బేగంపేట ఫిబ్రవరి 11,ప్రభాతవార్త : జీహెచ్ఎంసీ కార్పోరేటర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన కార క్రమాన్ని స్ఫూర్తిగా తీసుకున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ శనివారం రాంగోపాల్‌పేట లో స్వచ్ఛ కార్మికులకు ముందుగా పాదపూజ చేసారు.అనంతరం వారిని పూలతో ఘనంగా సత్కరించారు.వారందరితో కల్సి సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విచ్చేసారు.ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం వీక్షించిన కిషన్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. రాంగోపాల్‌పేటలో భాజపా తరుపున కార్పోరేటర్ గా విజయం సాధించిన చీరె సుచిత్రా శ్రీకాంత్ తన పని తాను చేసుకుంటూ పోయారన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్, రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్, నాయకులు చీరె సుచిత్రా శ్రీకాంత్ తదితరులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను మెరుగు పరుచుకునే దిశగా ఒయు

తార్నాక, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: విద్య, పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పరస్పరం మెరుగు పరుచుకునే దిశగా ఉస్మానియా విశ్వవిధ్యాలయం ముందడుగు వేసింది. జపాన్‌కు చెందిన షిబౌరా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఐటీ)తో పరస్పర అవగాహన ఒప్పంద కుదుర్చుంది. ఈ మేరకు టోక్యోలోని షిబౌరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్ఐటీ) సుకురా సైన్స్ ప్రోగ్రామ్(ఎస్ఎస్‌పి)లో పాల్గొన్న ఒ.యూ వైస్ చాన్స్ లర్ ప్రొ.రవీందర్ యాదవ్ ఒప్పందంపై సంతకం చేశారు. ఎస్ఐటీ నుంచి సంస్థ అధ్యక్షులు జన్ యమద, అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ తకుమి మియోషీ ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వార రెండు విధ్యా సంస్థల మధ్య అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు పంచుకునేందుకు అవకాశం ఏర్పడింది. విద్యార్థులు, అధ్యాపకులు వారి విజ్ఞానం, వనరులు, అవకాశాలను పరస్పరం ఇచ్చి పుచ్చుకునే వెసులుబాటు లభిస్తుంది. సుకురా సైన్స్ ప్రణాళికలో భాగంగా 10 మంది ఒ.యూ విధ్యార్థులతో పాటు ఒ.యూ వైస్ చాన్స్ లర్ ప్రొ.రవీందర్ యాదవ్, విధ్యార్థి సంక్షేమ వ్యవహారాల డీన్ ప్రొ.రాజేంద్ర నాయక్‌లు జపాన్‌లో పర్యటిస్తున్నారు. 7 రోజుల పర్యటనలో భాగంగా విద్యార్థులు, అద్యాపకులు పరస్పరం చర్చా కార్యక్రమాలతో పాటు, శాస్త్ర సాంకేతిక లాబోరేటరీలు, మ్యూజీం సందర్శన, సంస్కృతి, సంప్రదాయాలపై మాటామంతి తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనకు అవసరమయ్యే ఖర్చు మొత్తం ఖర్చును శిబౌరా ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ భరిస్తోంది.



**ఒయూ జపాన్ షిబౌరా ఇనిస్టిట్యూట్ ప్రతినిధులకు జ్ఞాపికను అందజేస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్**

## జాతీయ లోక్ అదాలత్ ప్రారంభం

నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం మల్కాజిగిరిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సురేష్ ప్రారంభించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఈ లోక్ అదాలత్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శంకర్ శ్రీదేవి, న్యాయమూర్తులు విక్రమ్, శ్రీదేవి, పూజా, దిలీల్‌కుమార్ నాయక్, విశ్రాంత న్యామూర్తి మధుసూదన్, కోట రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



**జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయ మూర్తులు**

# త్వరలో లాల్‌దర్వాజ ఆలయ విస్తరణ పనులు

**ఇప్పటికే 1100గజాల స్థలాన్ని గుర్తించాం**

**స్థలం అప్పగిస్తున్న వారికి 8.85కోట్ల పరిహారం మంజూరు**

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**ఆలయ విస్తరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి సమీక్ష**

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు ఓల్డ్‌సిటీలోని లాల్‌దర్వాజా అమ్మవారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. శనివారం అసెంబ్లీలోని సమావేశం మందిరంలో ఎంఐఎం ఫ్లోర్‌లీడర్ ఎమ్మెల్యే క్బరుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాలతో కలిసి పలు అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సిఎం కెసిఆర్ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన సందర్భంగా ఆలయం అభివృద్ధి, విస్తరణ చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ మేరకు ఆలయ విస్తరణకు అవసరమైన 1100 గజాల స్థలాన్ని గుర్తించామన్నారు. భూ యజమానులు కూడా స్థలం అప్పగించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అప్పగిస్తున్న వారికి పరిహారంగా ప్రభుత్వం రూ.8.95 కోట్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు. పేదలప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కంచన్‌బాగ్, ఉప్పుగూడ, జంగంమెట్‌లలో మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్స్ నిర్మిస్తున్నామని వివరించారు. వివాహ, ఇతర శుభ కార్యాలు జరుపుకునేందుకు ఈఫంక్షన్ హాళ్లకోసం రూ.19కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఉప్పుగూడ హాల్‌కు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన రెండు హాల్స్‌కు కూడా త్వరగతిన టెండర్ ప్రక్రియ పూరినత చేయాలని అధికారులను ఆదేశించారు. 10రోజుల్లో భూమిపూజ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్ కుమార్, కలెక్టర్ అమయ్‌కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ అనీల్‌కుమార్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ సిఈ జియా ఉద్దీన్, జోనల్ కమిషనర్ స్రామాట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



**సమీక్షా సమావేశంలో తలసాని, అక్బరుద్దీన్ ఓవైసీ, బలాల తదితరులు**

## నిరుద్యోగులకు ఉపాధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**జాబ్‌మేళాకు తరలివచ్చిన 25 వేల మంది అభ్యర్థులు**



**ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: యువతకు ఉపాధి మార్గాలను కల్పించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఆదివారం జాబ్‌మేళా కార్యక్రమంలో అతిథులుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయనంద్‌గుప్తా, ఎగ్గే మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు సుమారు 130 ప్రైవేటు కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఈ జాబ్‌మేళాలో సుమారు 25వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగం సంపాదించుకోవడానికి జాబ్‌మేళా చక్కని వేదిక అన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15 వేల నుండి లక్ష రూపాయల వరకు వేతనాలు అందించాటానికి ముందుకు వచ్చిన కంపెనీల ప్రతినిధులను అభినందించారు. ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్రంలో అనేక కంపెనీలు ఏర్పాటయ్యాయి అన్నారు. జాబ్‌మేళాలో ఉద్యోగానికి ఎంపికైన యువతి, యువకులకు నియామకాల పత్రాలను మంత్రి, ఎమ్మెల్యే అందజేసారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఏండి వేణుగోపాల్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వకర్మ మహాసభ అధ్యక్షునిగా రాజమౌళిచారి



**విశ్వకర్మ మహా సభ తెలంగాణ అధ్యక్షుడు రాజమౌళిచారిని సత్కరిస్తున్న సంఘం నేతలు**

ఉప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ శాఖ అధ్యక్షునిగా బి.రాజమౌళిచారి నియమితులైయ్యారు. ఈ మేరకు శనివారం ఉప్పల్‌లో జరిగిన అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ సదస్సులో సంఘం జాతీయ అధ్యక్షుడు అశ్వినీకుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అశ్వినీకుమార్ మాట్లాడుతూ 1968లో ప్రారంభమైన ఈ జాతీయ మహాసభ విశ్వకర్మలను చైతన్యపరిచేందుకు కృషి చేస్తుందన్నారు. విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధి కోసం కౌశల్ సమ్మాన్ పథకం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన బి.రాజమౌళిచారి మాట్లాడారు.